# Namasthe Telangana

## జేసీజే నోటిఫికేషన్ జారీ

- 53 పోస్టుల భర్తీకి సన్నాహాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని దిగువ కోర్టుల్లో జూనియర్ సివిల్ జడ్జీ (జేసీజే) పోస్టులను ఉమ్మడిగా భర్తీ చేసేందుకు మంగళవారం హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీచేసింది. రెండు రాష్ట్రాలకు కలిపి 53 జేసీజే పోస్టులను భర్తీ చేయనున్నారు. అందులో 43 పోస్టులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, 10 పోస్టులు బదిలీల ఆధారంగా చేపట్టనున్నారు. అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి తుదిగడువు సెప్టెంబర్ 16వ తేదీగా పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంచారు.